క్లుప్తంగా

ఉద్యోగ విరమణ సన్మానం



సన్మానిస్తున్న సీపీ ఎం.శ్రీనివాస్

గోదావరిఖని: ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డు మన్సూర్ అహ్మద్‌ను గురువారం ఘనంగా సన్మానించారు. సీపీ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో మన్సూర్‌ను సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్‌రావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మంచిర్యాల జోన్ హోంగార్డ్స్ ఇన్‌చార్జి ఏఆర్ ఎస్ఐ బీరమ్‌సింగ్ పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా వీరబుచ్చయ్య



బాధ్యతలు స్వీకరిస్తున్న వీరబుచ్చయ్య

ధర్మారం: మండల ప్రత్యేకాధికారిగా వీరబుచ్చయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న వీరబుచ్చయ్యను మండల ప్రత్యేకాధికారిగా కలెక్టర్ నియమించగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండల పంచాయతీ అధికారి రమేశ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న సీఐ ప్రసాదరావు

కమాన్‌పూర్: మండల పరిధిలో దుర్గాదేవి నిమజ్జనం ఊరేగింపు ప్రశాంతంగా జరుపుకోవాలని గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాదరావు అన్నారు. కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఊరేగింపు రోజున డీజేలకు అనుమతి లేదని, ఒకవేళ డీజేలు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. దసరా పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఎస్సై ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

గౌడసంఘం జిల్లా కార్యదర్శిగా కుమార్‌గౌడ్



నియామక పత్రం అందిస్తున్న కోట రవి

సుల్తానాబాద్‌రూరల్: గౌడ సంఘం జిల్లా కార్యదర్శిగా మండలంలోని గర్రెపల్లి గ్రామానికి చెందిన పులి కుమార్‌గౌడ్‌ను నియమించినట్లు జిల్లా కోట రవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కుమార్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పడాల అజయ్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఎవెన్యూ ప్లాంటేషన్ పనుల పరిశీలన

రామగుండం: అంతర్గాం మండల పరిషత్ ప్రత్యేకాధికారి, జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య బదిలీపై వచ్చారు. గురువారం అంతర్గాం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలో బతుకమ్మ నిమజ్జనం చేసే చెరువు ప్రదేశంతో పాటు ముర్మూర్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో పలుచోట్ల ఎవెన్యూ ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. కాగా మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా బదిలీపై వచ్చిన డీఎఫ్‌వోను మండల పరిషత్ అధికారులు సన్మానించారు. ఎంపీడీవో ఎంఏ.అలీం, సూపరిటెండెంట్ మామిడాల కరుణాకర్, ఎంపీవో వేణుమాధవ్, ఈజీఎస్ ఏపీవో రమేశ్ ఉన్నారు.

అనారోగ్యంతో మాజీ జెడ్పీటీసీ మృతి

కాల్వశ్రీరాంపూర్: మాజీ జెడ్పీటీసీ కొక్కిస రవీందర్‌గౌడ్ గురువారం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన స్వగ్రామం గంగారంలో సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. జెడ్పీటీసీగా, గంగారం సర్పంచ్‌గా, సీపీఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా, రాష్ట్ర నాయకుడిగా వివిధ హోదాల్లో పనిచేశారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్, మాజీ సర్పంచులు సత్యనారాయణరెడ్డి, సదానందం, మల్లారెడ్డి, ఓకెగౌడ్ సానుభూతి వ్యక్తం చేశారు.



జ్యోతినగర్: సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు



మంథని: గాంధీచౌక్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రామగుండం: భరత్‌నగర్ ఏరియాలో..



ముత్తారం: ఓడేడ్‌లో బతుకమ్మలతో మహిళలు



కమాన్‌పూర్: గుండారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఫెర్టిలైజర్‌సిటీ: కోలాటం ఆడుతున్న మహిళలు



కాల్వశ్రీరాంపూర్: ఊశన్నపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పోయిరావమ్మా.. బతుకమ్మ

తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మతో 'రామరామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో' అంటూ ఆడపడుచులు ఆఖరి రోజున సద్దుల బతుకమ్మను జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. కోలాటాలతో బతుకమ్మ ఆడారు. తంగెడు, పట్టుకుచ్చులు, గునుగు, బంతి, చామంతి, కట్ల, రుద్రాక్ష, టేకు, గుమ్మడి పూలతో బతుకమ్మ పేర్చారు. బతుకమ్మ ఆడిన అనంతరం 'పోయిరావమ్మా.. బతుకమ్మ' అంటూ చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



ఎలిగేడు: బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే విజయరమణారావు సతీమణి, కూతురు



యైటింక్లయిన్‌కాలనీ: మురళి చౌక్ చౌరస్తా వద్ద..



సుల్తానాబాద్: వైశ్య భవనంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జూలపల్లి: తేలుకుంటలో సద్దుల బతుకమ్మ వేడుకలు



పాలకుర్తి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ధర్మారం: చప్పట్లు కొడుతూ..



సుల్తానాబాద్‌రూరల్: మియాపూర్‌లో..

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



రామగిరి: బతుకమ్మ వేడుకల్లో ఆర్జీ-3, ఏపీఏ జీఎంల దంపతులు



గోదావరిఖని: బతుకమ్మలతో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, సీఅండ్ఎండీ సతీమణి, జీఎం లలిత్‌కుమార్, మహిళలు

రామగిరి: బతుకమ్మ పండుగ మన సంస్కృతికి ప్రతీక అని ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సెంటినరీకాలనీ రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో గురువారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఆర్జీ-3, ఏపీఏ సేవా సమితి అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి, కొప్పుల విజయలక్ష్మి, అధికారులు, కార్యాలయం మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టు మహిళ ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆటాపాట నిర్వహించారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులుగా వెండి నాణేలు అందజేశారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, సివిల్ డీజీఎం రాజేంద్రప్రసాద్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డీపీఎం గుర్రం శ్రీహరి, సేవా కార్యదర్శి మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఆర్జీ–1 ఏరియాలో..

గోదావరిఖని: సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం రాత్రి జీఎం ఆఫీస్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్–మనాలీ దంపతులు, సీఅండ్ఎండీ సతీమణి శారద, జీఎం దంపతులు లలిత్‌కుమార్–అనిత దంపతులు, సింగరేణి మహిళలు, అధికారుల కుటుంబాలు పాల్గొన్నాయి.

సంక్షిప్త వార్తలు

• పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

జూలపల్లి: ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామానికి చెందిన సప్పుల చిరంజీవి తన ఫోన్ పోగొట్టుకోగా వెంటనే జూలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఫోన్ గుర్తించారు. గురువారం ఎస్ఐ భాస్కర్ బాధితుడికి అందజేశారు.

• సౌండ్ సిస్టం అందజేత

కమాన్‌పూర్: మండలంలోని సిద్దిపల్లె గ్రామ మాజీ వార్డు సభ్యులు బిల్లా కృష్ణ సద్దుల బతుకమ్మ సందర్భంగా మాజీ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారకార్థం డీజే సౌండ్ సిస్టం గురువారం అందజేశారు. జాబు గట్టయ్య, బంక శ్రీనివాస్, కూషన రవి, కొమురయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

• చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఓదెల: కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం నాగులమల్యాలకు చెందిన మ్యాక రవీందర్ (37) చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. పొత్కపల్లి ఎస్సై జి.అశోక్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో పెయింటింగ్ పనుల కోసం వచ్చారు. పనిచేస్తుండగా జూలతాడు తెగి ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. తీవ్రగాయాలైన రవీందర్‌ను చికిత్సకోసం కరీంనగర్‌కు తరలించగా మృతిచెందాడు. మృతుడి భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• గల్ఫ్ మృతుడి కుటుంబం ఆర్థిక పరిస్థితిపై తహసీల్దార్ విచారణ

ధర్మారం: మండలంలోని సాయంపేట గ్రామానికి చెందిన ఆవుల ఓదెలుయాదవ్ దుబాయిలో మరణించాడు. కాగా వారి కుటుంబ స్థితిగతులపై తహసీల్దార్ ఆరీఫ్ గురువారం విచారణ చేశారు. దుబాయిలో మరణించిన నిరుపేద ఓదెలు కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థికసాయం చేయాలని కోరుతూ యాదవసంఘం మహిళా నాయకురాలు ఆవుల లత ఓదెలు కుటుంబసభ్యులతో కలెక్టర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. స్పందించిన కలెక్టర్ వెంటనే విచారణ చేయాలనే ఆదేశాల మేరకు తహసీల్దార్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో విచారణ చేశారు. నివేదికను పై అధికారులకు పంపిస్తానని తహసీల్దార్ తెలిపారు. గ్రామ మాజీ సర్పంచు సాయికుమార్, ధర్మారం మాజీ ఉపసర్పంచు ఆవుల లత, రాజిరెడ్డి ఓదెలుయాదవ్ ఉన్నారు.

• ఇసుక లారీలు బంద్ పాటించాలి

మంథని: దసరా పండుగ నేపథ్యంలో ఇసుక లారీలు బంద్ పాటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బతుకమ్మ, దసరా పండుగలు పెద్ద ఎత్తున జరుపుకుంటారని, ఈక్రమంలో దూర ప్రాంతాల నుంచి రాకపోకలు ఉంటాయన్నారు. లారీలు, ట్రాక్టర్లతో అసౌకర్యం ఏర్పడుతుందని, వాటిని అధికారులు నియంత్రించాలని కోరారు.

ఎమ్మెల్యే గృహంలో పూజలు



పూజల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

గోదావరిఖని: దేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్, మనాలీ దంపతులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాద్‌లోని తమ నివాసంలో చండీయాగం నిర్వహించగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పూజల్లో పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతతో సంపూర్ణ ఆరోగ్యం

కోల్‌సిటీ: మానసిక ప్రశాంతత ఉన్నప్పుడే మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటాడని గోదావరిఖని జీజీహెచ్ సూపరింటెండెంట్ దయాల్‌సింగ్, సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం జీజీహెచ్ ఆస్పత్రిలోని కొత్త బ్లాక్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అధికంగా ఫోన్లు, కంప్యూటర్లు, పని ఒత్తిడిలో పడి యాంత్రిక జీవనం గడుపుతున్నారన్నారు. దీంతో టెన్షన్, డిప్రెషన్ అధికమై రక్తపోటు, గుండెపోటు, మధుమేహం వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. మానసిక ఆరోగ్యంపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతీరోజు వ్యాయామం, యోగా చేయాలన్నారు. మానసిక ఆరోగ్య విభాగం అసిస్టెంట్ డాక్టర్ రవివర్మ, జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ అశోక్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రాజు పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

ఉద్యోగుల చేతుల్లో సంస్థ ఉజ్వల భవిష్యత్

గోదావరిఖని: సంస్థ భవిష్యత్ ఉద్యోగుల చేతుల్లోనే ఉందని ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ అన్నారు. వకీల్‌పల్లిగనిపై గురువారం ఏర్పాటు చేసిన ఉజ్వల సింగరేణి–ఉద్యోగుల పాత్ర అనే అంశంపై నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సంస్థ స్థితిగతులను ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. జీఎం మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికి ప్రతీ ఉద్యోగి చేయాల్సిన బాధ్యతలు గుర్తు చేసేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధి బాటలో ముందుకు సాగాలంటే విద్యావంతులైన ఉద్యోగులు, యంత్రాల పనిగంటలు పెంచుకొని నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జీగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం సంతోష్‌కుమార్, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్, వర్క్‌షాప్ డీజీఎం ఎర్రన్న, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, సివిల్‌డీజీఎం ధనుంజయ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

అధికారుల సమీక్ష సమావేశం

రామగిరి: ఆర్జీ-3 ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు ఈ నెల 11న భోజనాల ఏర్పాట్లు, గనుల స్థితిగతులపై అవగాహన సదస్సుపై గురువారం జీఎం ఎస్.సుధాకర్‌రావు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలను సాధించినందుకు శుక్రవారం నిర్వహించనున్న అవగాహన కార్యక్రమం, భోజనాల ఏర్పాట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. భోజనాలకు సంబంధించి తగు జాగ్రతలు తీసుకుంటూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, ప్రాజెక్టు అధికారి ఎస్.రాధాకృష్ణ, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్, డీపీఎం గుర్రం శ్రీహరి పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న జీఎం సుధాకర్‌రావు

రతన్‌టాటాకు నివాళి

ధర్మారం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో గురువారం టాటా గ్రూప్ అధినేత రతన్‌టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వ్యాపారులు సురేందర్, ప్రసాద్, శ్రీనివాస్, ముజాహిద్, బీఆర్ఎస్ నాయకుడు రాజలింగయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రవీందర్‌శెట్టి, సతీశ్, నరేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, రాజేశం పాల్గొన్నారు.

విందుభోజనం ఏర్పాటు మానుకోవాలి



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో అధికశాతం ఉత్పత్తి సాధించినందుకు యాజమాన్యం సింగరేణి కార్మికులకు విందు భోజనం ఏర్పాటు చేయడాన్ని మానుకోవాలని సీఐటీయూ నాయకులు అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ముఖ్య కర్యకర్తల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాలనుసారం విందులు ఏర్పాటు చేస్తూ ప్రజా ప్రతినిధులను కలుపుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. విందు భోజనాలకు బదులు దానికి సమానమైన విలువ గల బహుమతులను కార్మికులకు అందజేయాలని కోరారు. నాయకులు ఉల్లి మొగిలి, వినయ్, వెంకన్న పాల్గొన్నారు.